జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక



సంపుటి :13 సంచిక :75 బుధవారం | 18-11-2026 పేజీలు:8 వెల:రు 3

https://www.epaperjournalistdiary.com/

మోదీ చాలా 'టఫ్ మ్యాన్

- క్వాడ్ వేదికగా భారత ప్రధానిపై ట్రంప్ వ్యాఖ్యలు
- మనీలాలో జరిగిన క్వాడ్ సదస్సులో మోదీని 'గట్టి వాడు'గా అభివర్ణించిన ట్రంప్
- క్వాడ్ సమావేశంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతల చర్చలు
- 85 మిలియన్ డాలర్ల వ్యయంతో ఏఐ యాక్సిలరేటర్ ప్రారంభమిస్తామన్న ట్రంప్
- సముద్ర జలాల రక్షణ కోసం 4 దేశాల సైన్యాలతో ఉమ్మడి మిలిటరీ విన్యాసాలు
- అరుదైన ఖనిజాల ఉత్పత్తిలో భారత్, జపాన్ భాగస్వామ్యాన్ని కొనియాడిన ట్రంప్



02

ఐపీఎల్ కు గుడ్
బై చెప్పిన ధోనీ..

- ఐపీఎల్ నుంచి ఆటగాడిగా తప్పుకున్న ఎంఎస్ ధోనీ
- సీఎస్‌కే మెంటార్‌గా సరికొత్త బాధ్యతలు
- రిలీజ్ లిస్టులో తన పేరు చేర్చండంటూ ధోనీ వ్యాఖ్య
- ధోనీ లేని సీఎస్‌కేను ఊహించలేమన్న శ్రీనివాసన్
- ఐదు ఐపీఎల్ ట్రోఫీలు అందించిన రికార్డు కెప్టెన్



02



సోనియా ఆత్మకథలో తెలంగాణ ఏర్పాటు

ప్రస్తావన ఏదీ?

- 'తెలంగాణ గుండెల్లో ఉంటే ఈ అంశాన్ని ఎందుకు విస్మరించారు?'
- కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్
- రాష్ట్ర ఏర్పాటు సోనియా దయాభిక్ష కాదని వ్యాఖ్య
- ప్రజల పోరాట ఫలితంగానే తెలంగాణ ఆవిర్భావం
- ఉద్యమ కాలం నాటి పాదయాత్రను గుర్తు చేసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- 2011 నవంబర్ 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాదయాత్ర
- సామాజిక మాధ్యమ వేదికగా కాంగ్రెస్‌పై విమర్శలు

హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ప్రశ్నించారు. సోనియా గాంధీ గుండెల్లో తెలంగాణ ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నప్పుడు, ఆమె రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఎందుకు లేదని నిలదీశారు. 'తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే' అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదని, అది రాష్ట్ర ప్రజల సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితమని కేటీఆర్ స్పష్టం చేశారు.

-మిగతా 2 లో

సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ
ఇవ్వండి

- రాయ్‌పూర్‌లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ
- సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ఎన్ఓసీ మంజూరుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూల స్పందన
- తుపాకులగూడెం వద్ద ఇప్పటికే పూర్తయిన బ్యారేజీ నిర్మాణం
- నిబంధనల ప్రకారం పరిహారం, పునరావాస నిధులు ఇచ్చేందుకు తెలంగాణ సిద్ధం
- 6.94 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో బహుళ ప్రయోజనాల ప్రాజెక్టు

ఛత్తీస్‌గఢ్ సీఎంకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని కోరారు. రాయ్‌పూర్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయనతో సమావేశమై ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విష్ణుదేవ్ సాయి.. ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లో కేవలం 33 ఎకరాలే ముంపునకు గురయ్యే ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, పరిహారం, పునరావాస ఖర్చులను నిబంధనల ప్రకారం భరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 6.94 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో పూర్తయిన బ్యారేజీకి అనుమతులు లభిస్తే గిరిజన, వెనుకబడిన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు ఊరట లభిస్తుందని వివరించారు.

02





వాషింగ్టన్‌ను వణికిస్తున్న ఇరాన్

మాస్టర్ ప్లాన్!

- వాషింగ్టన్‌లో డర్టీ బాంబ్ పేల్చేందుకు ఇరాన్ ప్లాన్ చేస్తోందన్న అమెరికా ఇంటెలిజెన్స్
- ట్రంప్ ప్రభుత్వ ఉన్నతాధికారులను రసాయన ఆయుధాలతో టార్గెట్ చేసే అవకాశం
- ముష్ష నేపథ్యంలో యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్‌ను మిలిటరీ బేస్‌కు తరలింపు
- అమెరికా గడ్డపైనే రేడియోధార్మిక పదార్థాలు సిద్ధం చేసి ఉండవచ్చని నిఘా వర్గాల అనుమానం
- రసాయన ఆయుధ ఆరోపణలను పూర్తిగా ఖండించిన ఇరాన్

02



08

అక్వాన్ 'తుఫాన్' ప్రభావం...
నెల్లూరులో 200 మీటర్లు ముందుకొచ్చిన సముద్రం

- బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'అక్వాన్' తుపాను
- తీవ్ర తుపానుగా మారే అవకాశం
- ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడి
- విశాఖకు 670 కి.మీ, మచిలీపట్నానికి 660 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- గడిచిన 6 గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదలిక
- కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ

ముఖ్యమంత్రిని పెళ్లికి
పిలిస్తే ఇలాంటి కథనం వేస్తారా?.

- జగన్ పత్రికపై మంత్రి లోకేశ్ ఫైర్
- వైఎస్ షర్మిలపై జగన్ మీడియా కథనాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి నారా లోకేశ్
- పెళ్లికి పెద్దలను ఆహ్వానించడం కనీస మర్యాద, మన సంస్కృతి అని వెల్లడి
- రాజకీయ విభేదాలు ఉన్నా ప్రాథమిక విలువలు కోల్పోకూడదని హితవు
- మహిళలపై వ్యక్తిగత దాడులకు ఆంధ్రప్రదేశ్‌లో తావు లేదని స్పష్టీకరణ
- శుభకార్యం సందర్భంగా వైఎస్ షర్మిల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

08



తండ్రి వయసున్న వ్యక్తికి శుభలేఖ అందిస్తే
'చెట్టాపట్టాల్' అంటారా?

- ఏపీ 'పీసీసీ' చీఫ్ వైఎస్.షర్మిల తీవ్ర ఆగ్రహం
- జగన్ పత్రిక తీరు అచ్చం కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే !
- ఎవరి మెప్పుకోసం ఈ దిగజారుడు?
- జగన్ పత్రిక కథనంపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆగ్రహం
- పెళ్లి పిలుపునకు రాజకీయాలు ఆపాదించడంపై అసంతృప్తి
- గతంలో వైఎస్సార్ సైతం చంద్రబాబును ఆహ్వానించారని వెల్లడి
- వైసీపీ తీరుపై సోషల్ మీడియా వేదికగా విమర్శలు
- తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా అసత్య ప్రచారాలు చేస్తున్నారన్న షర్మిల
- పత్రికా కథనానికి జగన్ సంజాయిషీ ఇవ్వాలని డిమాండ్



అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేయడంపై మాజీ సీఎం వైఎస్ జగన్ సొంత దినపత్రికలో ప్రచురితమైన కథనంపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ, సంబంధిత కథనం ద్వారా తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో మండిపడ్డారు.

"తండ్రి వయసున్న వ్యక్తి చంద్రబాబుకు శుభలేఖ అందిస్తే చెట్టాపట్టాల్ అంటారా?

"తండ్రి వయసున్న వ్యక్తి చంద్రబాబుకు శుభలేఖ అందిస్తే చెట్టాపట్టాల్ అంటారా? ఆత్మీయ సంబంధాలు అంటగడతారా? ఇది వావి వరసలు తెలిసినోడు చేసే పనేనా? సమాజం పట్ల విలువలు ఉన్నోడు రాసే రాతలేనా? మనిషై పుడితే ఆడబిడ్డ మీద వేసేవి ఇలాంటి నిందలా? నాపై నేడు జగన్ దినపత్రికలో రాసిన కథనం తీవ్ర అభ్యంతరకరం. నాకు, నా కుటుంబానికి జరిగిన వ్యక్తిత్వ హననం. ఇది వైసీపీ అండ్ కో నీచపు బుద్ధికి, మరింత దిగజారుడు సంస్కారానికి, తల్లి, చెల్లి అనే తేడా లేకుండా జంతువు చేష్టలకు పరాకాష్ఠ. జగన్ గారికి, తన సైతాన్ సైన్యానికి ఇంకా పచ్చ రోగం తగ్గలేదు. అద్దంలో వారి మొహం ఇంకా వారికి కనపడటం లేదు. మహిళల మీద వక్రభాష్యం చెప్పడం మానలేదు. అక్రమ సంబంధాలు అంటగట్టే నీచ సంస్కృతిని మరవలేదు. వారి మానసిక స్థితి మెరుగుపడలేదు. ఆత్మీయతతో పిలిచే పెళ్లి పిలుపులో

-మిగతా 2 లో



02

షాంఘై భేటీకి పాక్‌కు ఆహ్వానమా?

- పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్ వైఖరిలో మార్పేమైనా వచ్చిందా?
- ఉగ్రవాదంపై చర్యలు తీసుకుందా అంటూ కాంగ్రెస్ ప్రశ్న
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం
- పాక్ విషయంలో కేంద్రం విధానమేంటో స్పష్టం చేయాలని డిమాండ్
- ఈ నెల 20 నుంచి 22 వరకు ఢిల్లీలో షాంఘై సదస్సు
- పాక్ తరఫున హాజరుకానున్న వాతావరణ మార్పుల శాఖ మంత్రి



కొత్త పింఛనుదారులకు
శుభవార్త

- కొత్త పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ముహూర్తం ఖరారు
- 19న ఖాతాల్లోకి నగదు!
- 4,63,857 మంది లబ్ధిదారులకు తొలి విడత సాయం
- ఒక్కొక్కరి ఖాతాలో రూ.2 వేల చొప్పున జమ
- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పంపిణీ కార్యక్రమం
- కొత్త పింఛన్లలో అత్యధికంగా వితంతువులే
- 2.77 లక్షల మందికి వితంతు పింఛన్లు మంజూరు
- రాష్ట్రంలో 45 లక్షలకు చేరనున్న పింఛనుదారుల సంఖ్య

హైదరాబాద్:

తెలంగాణలో కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ నెల 19న కొత్త పింఛన్ల మొదటి విడత నగదును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కొత్తగా పింఛన్లు మంజూరైన ఒక్కొక్కరికి రూ. 2 వేల

-మిగతా 2 లో

ఐపీఎల్ కు గుడ్ బై చెప్పిన ధోనీ..

-ఐపీఎల్ నుంచి ఆటగాడిగా తప్పుకున్న ఎంఎస్ ధోనీ
-సీఎస్‌కే మెంటార్‌గా సరికొత్త బాధ్యతలు
-రిలీజ్ లిస్టులో తన పేరు చేర్చండంటూ ధోనీ వ్యాఖ్య
-ధోనీ లేని సీఎస్‌కేను ఊహించలేమన్న శ్రీనివాసన్
-ఐదు ఐపీఎల్ ట్రోఫీలు అందించిన రికార్డు కెప్టెన్



న్యూఢిల్లీ:
క్రికెట్ ప్రపంచంలో ఒక అద్భుత శకం ముగిసింది. భారత మాజీ సారథి, చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు వీడ్కోలు పలికాడు. ఆటగాడిగా మైదానాన్ని వీడినప్పటికీ, సీఎస్‌కేతో అతడి అనుబంధం కొనసాగనుంది. ఐపీఎల్ 2027 సీజన్ నుంచి ధోనీ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు 'టీమ్ మెంటార్'గా సరికొత్త బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ధోనీ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఎలా తెలియజేశాడో సీఎస్‌కే యజమాని రూపా గురునాథ్ ఒక ప్రత్యేక వీడియో ద్వారా పంచుకున్నారు. వచ్చే సీజన్ కోసం ఆటగాళ్ల విడుదల (రిలీజెస్), వ్యూహాలపై శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ పరిణామం చోటుచేసుకుంది. సీఎస్‌కే ఎండీ కాశీ విశ్వనాథన్ విడుదల చేయాల్సిన ఆటగాళ్ల జాబితాను చదువుతుండగా, ధోనీ చాలా నిశ్శబ్దంగా స్పందిస్తూ.. "బహుశా ఆ జాబితాలో నా పేరు కూడా చేరిస్తే మంచిదేమో" అని అన్నాడని రూపా గురునాథ్ వెల్లడించారు. ఆ మాట విన్న వెంటనే తామంతా తీవ్ర భావోద్వేగానికి గురయ్యామని, జట్టుకు 200 శాతం న్యాయం చేయలేనప్పుడు మైదానంలో కొనసాగడం ధోనీ నైజం కాదని ఆమె పేర్కొన్నారు. ఇకపై ధోనీ మెరుపు స్టంపింగ్స్, హెలికాప్టర్ షాట్లు మైదానంలో కనిపించవనే నిజాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందని, అయితే కొత్త తరం ఆటగాళ్లకు మార్గదర్శనం చేసేందుకు మెంటార్‌గా ఆయన రాకను స్వాగతిస్తున్నామని చెప్పారు.సీఎస్‌కే అధినేత ఎన్ శ్రీనివాసన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ధోనీ గొప్పతనాన్ని కొనియాడారు. "ధోనీ లేని సీఎస్‌కేను ఊహించలేము. దాదాపు రెండు దశాబ్దాలుగా మేము కలిసి ఎదిగాం. 2008 ఐపీఎల్ వేలంలో ధోనీని కెప్టెన్‌గా ఎంపిక చేయడమే మా జీవితంలో తీసుకున్న అత్యుత్తమ నిర్ణయం. ట్రోఫీల కోసం మాత్రమే కాదు, అతడి వ్యక్తిత్వం పరంగా చూసినా ఆ నిర్ణయం చాలా గొప్పది. చెన్నై సూపర్ కింగ్స్ ఎప్పటికీ అతడి సొంత ఇల్లే" అని శ్రీనివాసన్ స్పష్టం చేశారు. సీఎస్‌కే మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్ సైతం ధోనీ సేవలను గుర్తు చేసుకున్నారు. చెన్నై నగరంతో, అభిమానులతో ధోనీ విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకున్నాడని తెలిపారు. ట్రోఫీలు గెలవడమే కాకుండా, వాటిని గెలిచిన విధానమే ధోనీ వారసత్వాన్ని ఉన్నతంగా నిలబెట్టిందని, మెంటార్‌గా అతడు ఇచ్చే సలహాలు భవిష్యత్ తరానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు.

సోనియా ఆత్మకథలో తెలంగాణ ఏర్పాటు ప్రస్తావన ఏదీ?

(మొదటి తరువాయి)

తాజాగా సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ చరిత్రను గుర్తు చేస్తూ కాంగ్రెస్ వాదనలను ప్రశ్నించారు. ఇదే సందర్భంగా తెలంగాణ ఉద్యమ కాలం నాటి తన పాదయాత్ర జ్ఞాపకాలను కేటీఆర్ పంచుకున్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు 2011 నవంబర్ 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఆ యాత్రకు 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అప్పటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో భాగంగా సాగిన ఆ పాదయాత్ర తన జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకమని పేర్కొన్నారు. ఈ జ్ఞాపకాలను ప్రస్తావిస్తూనే తెలంగాణ ఏర్పాటు విషయంలో సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ వైఖరిపై విమర్శలు సంధించారు.

భారత్‌లో ఇన్‌స్టాగ్రామ్‌లో కీలక మార్పులు..ఆ కంటెంట్‌కు చెక్!



న్యూఢిల్లీ:
సామాజిక మాధ్యమ వేదిక ఇన్‌స్టాగ్రామ్‌లో భారతీయ వినియోగదారుల కోసం మెటా కీలక మార్పులు చేపట్టింది. అశ్లీల, హింసాత్మక కంటెంట్ సిఫార్సులను తగ్గించేలా కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. కేంద్ర ప్రభుత్వ సూచనల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. వినియోగదారులు అనుసరించని ఖాతాల నుంచి వచ్చే అభ్యంతరకర పోస్టులు వారి ప్రధాన తెరపై కనిపించకుండా సిఫార్సుల వ్యవస్థలో మార్పులు చేసింది. ఈ విధానంలో భాగంగా భారత్‌కు అనుగుణంగా ప్రత్యేక కృత్రిమ మేధ నమూనాలను అభివృద్ధి చేసినట్లు మెటా వెల్లడించింది. వినియోగదారులు ఫిర్యాదు చేసే వరకు వేచి చూడకుండా అశ్లీల, హింసాత్మక అంశాలను గుర్తించి వాటి వ్యాప్తిని అడ్డుకునేలా ఈ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపింది. అయితే ఆయా పోస్టులపై పూర్తిస్థాయి నిషేధం విధించకుండా, ఇతరులకు సిఫార్సు చేయకుండా మాత్రమే నియంత్రణలు చేపడుతున్నట్లు వివరించింది. కొత్త విధానం అమలుతో గత ఏడాదితో పోలిస్తే సిఫార్సు చేసిన కంటెంట్‌పై వినియోగదారుల ఫిర్యాదులు దాదాపు సగానికి తగ్గాయని మెటా పేర్కొంది. దీనికి సంబంధించిన కచ్చితమైన గణాంకాలను మాత్రం వెల్లడించలేదు. వినియోగదారులు ఏదైనా పోస్టును 'నాట్ ఇంట్రెస్టెడ్'గా గుర్తిస్తే, ఆ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు సిఫార్సులను మెరుగుపరుస్తామని తెలిపింది. గత అక్టోబరు 10న కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మెటాకు కీలక సూచనలు చేసింది. తప్పుదోవ పట్టించే, పక్షపాత ధోరణితో కూడిన కంటెంట్ వ్యాప్తిని అరికట్టాలని, సిఫార్సుల విధానాన్ని సమీక్షించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే మెటా తాజా మార్పులు చేపట్టినట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి.వినియోగదారులు తమకు ఎలాంటి కంటెంట్ కనిపించాలో నిర్ణయించుకునేందుకు ఇన్‌స్టాగ్రామ్ మరిన్ని నియంత్రణలను అందుబాటులో ఉంచింది. సున్నితమైన కంటెంట్ నియంత్రణ, రాజకీయ అంశాల నియంత్రణ, దాచిన పదాల ఎంపిక, ఖాతాలను నిరోధించడం వంటి సదుపాయాల ద్వారా నచ్చని పోస్టులను పరిమితం చేసుకోవచ్చు..

కొత్త పింఛనుదారులకు శుభవార్త

(మొదటి తరువాయి)

చొప్పున అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,63,857 మందికి కొత్తగా సామాజిక భద్రతా పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో 2,77,894 మంది వితంతువులు, 1,00,224 మంది దివ్యాంగులు, 53,844 మంది ఒంటరి మహిళలు ఉన్నారు. వీరితోపాటు గీత, చేనేత కార్మికులకు కూడా పింఛన్లు మంజూరు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు నగదు బదిలీ చేసేందుకు ఆర్థిక శాఖ ఇప్పటికే నిధులు విడుదల చేసింది. పింఛన్ల పంపిణీకి సంబంధించి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 40.44 లక్షల మంది సామాజిక భద్రతా పింఛన్లు పొందుతున్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లతో ఈ సంఖ్య సుమారు 45 లక్షలకు చేరనుంది. దీంతో మరింత మంది అర్హులకు సామాజిక భద్రత కల్పించినట్లవుతుంది. ఇదిలా ఉండగా, భవిష్యత్తులో పింఛను మొత్తాన్ని రూ.4 వేలకు పెంచే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ పెంపుపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం కొత్తగా పింఛన్లు పొందుతున్న వారికి ఈ నెల 19న తొలి విడతగా రూ.2 వేల చొప్పున అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

మోదీ చాలా 'టఫ్ మ్యాన్'..

-క్వాడ్ వేదికగా భారత ప్రధానిపై ట్రంప్ వ్యాఖ్యలు
-మనీలాలో జరిగిన క్వాడ్ సదస్సులో మోదీని 'గట్టి వాడు'గా అభివర్ణించిన ట్రంప్
-క్వాడ్ సమావేశంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతల చర్చలు
-85 మిలియన్ డాలర్ల వ్యయంతో ఏఐ యాక్సిలరేటర్ ప్రారంభమిస్తామన్న ట్రంప్
-సముద్ర జలాల రక్షణ కోసం 4 దేశాల సైన్యాలతో ఉమ్మడి మిలిటరీ విన్యాసాలు
-అరుదైన ఖనిజాల ఉత్పత్తిలో భారత్, జపాన్ భాగస్వామ్యాన్ని కొనియాడిన ట్రంప్



న్యూఢిల్లీ:
ఫిలిప్పీన్స్‌లోని మనీలా వేదికగా జరిగిన క్వాడ్ దేశాల సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల తర్వాత, ఆసియాన్ సదస్సు సందర్భంగా జరిగిన ఈ భేటీలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీని 'టఫ్ మ్యాన్' (చాలా గట్టి వాడు)గా అభివర్ణించారు. గతంలోనూ పలు అంతర్జాతీయ వేదికలపై మోదీ 'టఫ్ నెగోషియేటర్', తనకంటే చాలా బెటర్ అని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో క్వాడ్ భాగస్వామ్యాన్ని ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన కూటమిగా ట్రంప్ అభివర్ణించారు. భవిష్యత్ సాంకేతికతకు దిశానిర్దేశం చేసేందుకు 85 మిలియన్ డాలర్ల నిధులతో ప్రత్యేక 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యాక్సిలరేటర్'ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా సముద్ర జలాల్లో నియంత్రణ సామర్థ్యాలను పెంచేందుకు నాలుగు దేశాలు కలిసి త్వరలోనే ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. రేర్ ఎర్త్ (అరుదైన ఖనిజాలు) ఉత్పత్తిని పెంచడంలో అమెరికాతో పాటు భారత్, జపాన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రాబోయే 10 నెలల్లో తమకు అవసరమైన అన్ని వనరులు సమకూరుతాయని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. చైనా పర్యటనలో భాగంగా జిన్‌పింగ్, పుతిన్‌లతో త్రైపాక్షిక అణు చర్చలు జరిపి ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ప్రయత్నిస్తానని ట్రంప్ వెల్లడించారు. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో భేటీకి అవకాశం ఉందని, ఇరాన్ అణ్వాయుధాలు సాధించకుండా గట్టి నిఘా ఉంచామని తెలిపారు. మరోవైపు, ఎన్విడియా జాతీయ భద్రతా ప్రతిపాదనను స్వాగతిస్తూనే, ఇటీవల రాజీనామా చేసిన జెన్సన్ హువాంగ్ తిరిగి కంపెనీ సీఈవోగా బాధ్యతలు చేపడితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.

సమ్మక్క సాగర్‌కు ఎన్ఓసీ ఇవ్వండి

-ఛత్తీస్‌గఢ్ సీఎంకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
-రాయ్‌పూర్‌లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ
-సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ఎన్ఓసీ మంజూరుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూల స్పందన
-తుపాకులగూడెం వద్ద ఇప్పటికే పూర్తయిన బ్యారేజీ నిర్మాణం
-నిబంధనల ప్రకారం పరిహారం, పునరావాస నిధులు ఇచ్చేందుకు తెలంగాణ సిద్ధం



హైదరాబాద్:
ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి వెంటనే నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి రాయ్‌పూర్‌లో ఆయనతో సమావేశమయ్యారు. ప్రాజెక్టు వివరాలను వివరించి, ఎన్ఓసీతోపాటు మిగిలిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని రేవంత్‌రెడ్డి వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో గోదావరి జలాలను నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు కీలకమని తెలిపారు. నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనుమతులు త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత కాంతనపల్లి వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే అక్కడ 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. దీంతో 17 ఆదివాసీ గ్రామాలతోపాటు భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రభావం పడుతుందని గుర్తించారు. ముంపును తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ఈ ప్రాంతంలో నిర్మాణం చేపట్టడం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు మాత్రమే ముంపునకు గురవుతాయని ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంలో తేలింది. భారీ వరదలు వచ్చినప్పటికీ ప్రభావిత ప్రాంతం పంద ఎకరాలకు మించదని నివేదిక పేర్కొంది. ప్రాజెక్టు అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్‌లోనే రూ.9.883 కోట్లు చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన అధ్యయన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ వివరాలను కూడా సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్ఓసీతోపాటు ఇతర అనుమతులను త్వరగా మంజూరు చేస్తే ప్రాజెక్టు ద్వారా గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు సాగు, తాగునీటి ప్రయోజనాలు అందుతాయని వివరించారు.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు



న్యూఢిల్లీ:
భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా-ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు.భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో 'వికసిత భారత్ 2047', 'ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045' మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా తమ 'యాక్ట్ ఈస్ట్' విధానం భారత్-ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని, శాంతి, స్థిరత్వం గతంలో కంటే ఇప్పుడు ఎంతో అవసరమని మోదీ అన్నారు. ఈ నేపథ్యంలో 'మన భవిష్యత్తును కలిసి నిర్మించుకుందాం' అనే ఈ ఏడాది సదస్సు థీమ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా, సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రొమాల్డెజ్ మార్కోస్ జూనియర్‌కు మోదీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

తండ్రి వయసున్న వ్యక్తికి శుభలేఖ అందిస్తే చెట్టాపట్టాల్' అంటారా?..

(మొదటి తరువాయి)

కూడా రాజకీయ కోణం వెతకడం అంటే..జగన్ పత్రిక తీరు అచ్చం కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే ! ఎవరి మెప్పుకోసం ఈ దిగజారుడు? నా కుమార్తె వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తే రాజకీయ కోణమని, చెట్టపట్టాల్ అని, ఆత్మీయ సంబంధాలని తప్పుడు అర్థాలువెతుకుతున్నారంటే, మీ ఆలోచనా విధానం ఎంత కలుషితమైందో, మీ మెదడు ఇంకా మోకాళ్లలో ఎందుకుందో, మీ స్థాయి ఎక్కడికి దిగజారిందో, మానవ సంబంధాలు మరిచిపోయి రాక్షస తత్వాన్ని ఎందుకు ప్రదర్శిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు మళ్లీ మళ్లీ అర్థమవుతూనే ఉంది. ఆనాడు తన బిడ్డల పెళ్లిళ్లకు సైతం చంద్రబాబు గారిని వైఎస్సార్ గారు ఆహ్వానించారు. అంటే ఆయన కూడా చంద్రబాబు గారితో చెట్టపట్టాల్ వేసుకొని తిరిగినట్లా ? బాబు గారు పెళ్లిళ్లకు వచ్చి ఆశీర్వచనాలు ఇస్తే వైఎస్సార్ తో సన్నిహిత సంబంధాలు పెట్టుకున్నట్లా ? వైసీపీ అధ్యక్షుడు జగన్ గారిని అడుగుతున్నాం. అక్కచెల్లెమ్మల మీద అమితమైన ప్రేమ అని చెప్పే మీరు.. మీ పత్రిక లో ఇలాంటి చెట్టాపట్టాల్ వార్తను ఎలా సమర్థించుకుంటారు? ఒక ఆడబిడ్డ మీద నిందలు వేయడమా మీ పత్రిక విధానం? తల్లి, చెల్లి అనే బేధం లేకుండా బురద రాతలు రాయించడమేనా మీ ఎజెండా? ఇది మీరే దగ్గరుండి రాయించిన రోత రాతలా? సమాధానం చెప్పాలి. ఇలాంటి నీచపు రాతలు రాయించినందుకు, తప్పుడు కూతలు కూయించినందుకు సంజాయిషీ మీరిస్తారా? లేక మీ పత్రికతో ఇప్పిస్తారా ? తేల్చుకోవాలి" అని షర్మిల నిప్పులు చెరిగారు

వాషింగ్టన్‌ను వణికిస్తున్న ఇరాన్ మాస్టర్ ప్లాన్!



న్యూఢిల్లీ:
వాషింగ్టన్‌లోని ట్రంప్ ప్రభుత్వ అగ్రశ్రేణి అధికారులను లక్ష్యంగా చేసుకుని రసాయన దాడి లేదా 'డర్టీ బాంబ్' పేల్చేందుకు ఇరాన్ వ్యూహం రచిస్తోందని అమెరికా భావిస్తోంది. ఈ విషయం ఇప్పుడు అగ్రరాజ్యాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. యూఎస్ ఇంటెలిజెన్స్ తాజా నివేదికల ఆధారంగా సీఎన్ఎన్ ఈ సంచలన కథనాన్ని వెల్లడించింది. దాడులు చేయాలనుకుంటున్న నిర్దిష్ట ప్రాంతాలు, లక్ష్యాలకు సంబంధించిన వివరాలు తమ నిఘా వర్గాలకు లభించినట్లు అమెరికా ఉన్నతాధికారులు తెలిపారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో అమెరికా రక్షణ విభాగాలు తమ భద్రతా చర్యలను ముమ్మరం చేశాయి. ప్రస్తుతం స్వదేశానికి ఎటువంటి ప్రమాదం లేదని, పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని వైట్‌హౌస్ ప్రతినిధి లారెన్ బిస్ వెల్లడించారు. ఇటీవల 123 మంది చిన్నారులు మరణించిన మినాబ్ పాఠశాల దాడికి బాధ్యులుగా పేర్కొంటూ ఇద్దరు యూఎస్ నేవీ అధికారులకు ఇరాన్ నేరుగా హెచ్చరికలు జారీ చేసింది. ఆ వెంటనే అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్‌ను ఆయన నివాసం నుంచి సురక్షితమైన మిలిటరీ స్థావరానికి తరలించారు. హర్మూజ్ జలసంధి దిగ్బంధనం, యుద్ధం వల్ల తలెత్తిన ఆర్థిక ఒత్తిళ్ల నడుమ, అమెరికా గడ్డపైనే దాడులు చేయడానికి టెహ్రాన్ పథకాలు రచిస్తోందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి.అణ్వాయుధం మాదిరిగా విచ్ఛిత్తి (ఫిషన్) జరగకపోయినా, సంప్రదాయ పేలుడు పదార్థాలతో రేడియోధార్మిక లేదా రసాయన పదార్థాలను కలిపి 'డర్టీ బాంబ్' తయారు చేస్తారు. దీనివల్ల విస్తారమైన ప్రాంతంలో ప్రమాదకర రసాయనాలు వ్యాపించి ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది.

షాంఘై భేటీకి పాక్‌కు ఆహ్వానమా?

న్యూఢిల్లీ:
పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు తీవ్ర ఉద్రిక్తతకు లోనైన నేపథ్యంలో.. తాజాగా షాంఘై సహకార సంస్థ సదస్సుకు పాకిస్థాన్‌ను ఆహ్వానించడంపై రాజకీయ వివాదం మొదలైంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టింది. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్ వైఖరిలో ఏమైనా మార్పు వచ్చిందా? ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే విధానాన్ని విడిచిపెట్టిందా? అని ప్రశ్నించింది. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ ఈ అంశంపై స్పందిస్తూ.. పహల్గాంలోని బైసారన్ లోయలో పర్యాటకులను మతం ఆధారంగా లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు హతమార్చిన ఘటన తర్వాత ఏం మారిందని నిలదీశారు. పాకిస్థాన్ తన తప్పును అంగీకరించిందా? ఉగ్రవాద మౌలిక వ్యవస్థపై చర్యలు తీసుకుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సైతం కేంద్ర ప్రభుత్వ విధానంపై విమర్శలు చేశారు. పాకిస్థాన్ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియడం లేదని వ్యాఖ్యానించారు. ఈ నెల 20 నుంచి 22 వరకు ఢిల్లీలోని చారిత్రక పురానా ఖిల్లాలో షాంఘై సహకార సంస్థ సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి సభ్యదేశాలన్నింటికీ భారత్ ఆహ్వానాలు పంపింది.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

రేషన్ కార్డులో కొత్త సభ్యుల నమోదుకు బ్రేక్..
పరిగి రెవెన్యూ కార్యాలయంలో నిలిచిపోయిన ప్రక్రియ!

-సర్వర్ పనిచేయడం లేదంటూ సాకులు చెబుతున్న అధికారులు

-మండల స్థాయిలోనే ఆమోదం లభించక జిల్లా కేంద్రానికి వెళ్లని దరఖాస్తులు

-రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు







జర్నలిస్ట్ డైరీ పరిగి నవంబర్ 17

కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్చుకోవడానికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండల తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు ప్రక్రియ గత కొద్ది రోజులుగా పూర్తిగా నిలిచిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, సాంకేతిక కారణాల సాకుతో దరఖాస్తులన్నీ ఎక్కడికక్కడ పేరుకుపోయాయి.

అసలేం జరుగుతోంది?

నిబంధనల ప్రకారం, మీ–సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఆ దరఖాస్తులు మండల రెవెన్యూ కార్యాలయానికి వస్తాయి. ఇక్కడ రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరిపి, ఆన్‌లైన్‌లో వాటిని ఆమోదించి తదుపరి ప్రక్రియ కోసం జిల్లా స్థాయికి (జిల్లా పౌరసరఫరాల కార్యాలయానికి) పంపించాల్సి ఉంటుంది. కానీ, పరిగి రెవెన్యూ కార్యాలయంలో ఈ ప్రక్రియకు పూర్తిగా గ్రహణం పట్టింది.

సర్వర్ సాకుతో కాలయాపన..

గత కొద్ది రోజులుగా దరఖాస్తుల ఆమోదం కోసం కార్యాలయానికి వెళ్తున్న ప్రజలకు అధికారుల నుంచి ఒకే సమాధానం ఎదురవుతోంది. “సర్వర్ పనిచేయడం లేదు.. వెబ్‌సైట్ తెరుచుకోవడం లేదు” అంటూ అధికారులు దరఖాస్తులను మూలకు పడేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజులు గడుస్తున్నా కనీసం ఒక్క దరఖాస్తును కూడా పైస్థాయికి పంపించే ప్రయత్నం చేయడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

రేషన్ కార్డులో పేరు లేకపోవడం వల్ల ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దూరమవుతామని ప్రజలు భయపడుతున్నారు.

పనులు మానుకుని, రవాణా ఖర్చులు భరించి గ్రామీణ ప్రాంతాల నుంచి పరిగి కార్యాలయానికి వస్తున్నా నిరాశే ఎదురవుతోంది. అధికారులను అడిగితే సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దరఖాస్తుదారులు మండిపడుతున్నారు. రేషన్ కార్డులో పేరు చేరితేనే ఇతర ప్రభుత్వ పథకాలకు అర్హత లభిస్తుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి.

ఉన్నతాధికారులు స్పందించాలి

సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన అధికారులు, ఇలా చేతులెత్తేయడం సరికాదని ప్రజా సంఘాలు, స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి పరిగి రెవెన్యూ కార్యాలయంలో నిలిచిపోయిన కొత్త సభ్యుల నమోదు ప్రక్రియను వెంటనే పునరుద్ధరించాలని, పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నందిగామ మండలంలో 562 మందికి పెన్షన్లు మంజూరు.

- లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

మంగళవారం నందిగామ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో అరుంధతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.

575 దరఖాస్తులు.. 562 మందికి పెన్షన్లు మంజూరు

నందిగామ మండలం నుంచి నూతన చేయూత పెన్షన్ల కోసం మొత్తం 575 దరఖాస్తులు రాగా, వాటిలో అర్హత కలిగిన 562 మందికి పెన్షన్లు మంజూరయ్యాయి. వీరికి ప్రతినెలా సుమారు రూ.13 లక్షల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన దరఖాస్తులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదల సంక్షేమం, అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు చేయూత పెన్షన్లు అందించడం ద్వారా వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారెవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల అధ్యక్షులు కుమార్ గౌడ్, శేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు చంద్రపాల్ రెడ్డి, బుచ్చయ్య, అంబటి ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, అధికారులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ కథనంతో కదిలిన యంత్రాంగం!
ఆరు రోజుల సిల్ట్ క్లియర్!

వార్తకు స్పందించిన అధికారులు.. రోడ్డుపై నుంచి తొలగిన డ్రైనేజీ వ్యర్థాలు!





వార్త ప్రచురితమైన వెంటనే స్పందించిన అధికారులు.. రోడ్డుపై పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు.. ముందే స్పందించి ఉంటే మీడియాను ఆశ్రయించాల్సిన అవసరం ఉండేది కాదంటున్న స్థానికులు!

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ జర్నలిస్ట్ డైరీలో ప్రచురితమైన వార్తకు ఎట్టకేలకు అధికారుల నుంచి స్పందన లభించింది. ఆరు రోజులుగా రోడ్డుపై పేరుకుపోయిన డ్రైనేజీ సిల్ట్‌ను సంబంధిత అధికారులు తొలగించడంతో స్థానిక ప్రజలకు కొంత ఊరట కలిగింది. డ్రైనేజీని శుభ్రం చేసిన అధికారులు అందులో నుంచి తొలగించిన సిల్ట్‌ను మాత్రం రోడ్డుపైనే వదిలేశారు. ఒకటి రెండు రోజులు కాదు.. ఏకంగా ఆరు రోజులపాటు ఆ వ్యర్థాలను పట్టించుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుపై పేరుకుపోయిన సిల్ట్‌తో ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు పారిశుద్ధ్య సమస్య కూడా తలెత్తింది. ఈ సమస్యపై స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన జర్నలిస్ట్ డైరీ ప్రజల తరఫున గళం వినిపిస్తూ సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే సిబ్బందిని రంగంలోకి దించి ఆరు రోజులుగా రోడ్డుపై పేరుకుపోయిన డ్రైనేజీ సిల్ట్‌ను తొలగించారు.

దీంతో స్థానికులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. తమ సమస్యను వార్త రూపంలో వెలుగులోకి తీసుకొచ్చిన జర్నలిస్ట్ డైరీకి కృతజ్ఞతలు తెలియజేస్తూనే, స్పందించి సిల్ట్‌ను తొలగించిన అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు. అయితే అధికారుల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానికులు ఒక కీలక ప్రశ్నను మాత్రం లేవనెత్తుతున్నారు. ఆరు రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ముందుగానే ఎందుకు స్పందించలేదు? సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు సకాలంలో స్పందించి ఉంటే తాము మీడియాను ఆశ్రయించాల్సిన అవసరమే ఉండేది కాదని స్పష్టం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినప్పుడే వాటిని మీడియా దృష్టికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా జర్నలిస్ట్ డైరీలో ప్రచురితమైన కథనానికి స్పందించి అధికారులు సిల్ట్‌ను తొలగించడం అభినందనీయమే. అయితే ఈ చర్య కేవలం ఒక సమస్యకు తాత్కాలిక పరిష్కారంగా మిగిలిపోకూడదని స్థానికులు కోరుతున్నారు.

భవిష్యత్తులో డ్రైనేజీ క్లీనింగ్ చేపట్టిన ప్రతిసారీ అందులో నుంచి తొలగించిన వ్యర్థాలను వెంటనే తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు ఫిర్యాదు చేసే వరకు వేచి చూడకుండా.. సమస్య తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించడమే అధికారుల అసలైన బాధ్యత!

ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం.. బాధితుల గొంతుకగా నిలవడం.. సమస్యల పరిష్కారం జరిగే వరకు ప్రజల పక్షాన ప్రశ్నించడం జర్నలిస్ట్ డైరీ లక్ష్యం.

జర్నలిస్ట్ డైరీ.. ప్రజా సమస్యలపై నిరంతర అక్షర పోరాటం!

షాద్ నగర్ శివ మారుతి దేవాలయంలో అయ్యప్పలకు నేటి నుంచే అన్న ప్రసాద వితరణ ప్రారంభం

దాతల సహకారంతో 30 ఏళ్లుగా కార్యక్రమం..



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప స్వామి ఆలయంలో మాలలు వేసుకున్న అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని 18-11-26 బుధవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం జనవరి 4 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు స్వాములకు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. అయ్యప్ప స్వామి భక్తులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పట్టణ ముఖ్య నాయకుల సమావేశం

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని పార్టీ ప్రస్తుత పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజలకు మరింత చేరువ కావాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. గిరిజన ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అలాగే షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో పట్టణ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నాయకులకు సూచించారు.



కాంగ్రెస్ పార్టీకి పట్టణంలో మరింత ప్రజాదరణ తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, నాయకుల మధ్య ఐక్యత, కార్యకర్తల మధ్య సమన్వయం ఉంటే పార్టీ మరింత బలపడుతుందని ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, కౌన్సిలర్ సి పెంటయ్య, మురళీమోహన్, రాజు నాయక్, కొప్పినూరి ప్రవీణ్, ముబారక్ అలీ ఖాన్, సాదిక్, జుమద్ ఖాన్, సోలీపూర్ అనిల్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, సుజీవన్ నేతలు, ఇబ్రహీం, జయప్రకాష్, శ్రీశైలం గౌడ్ , చందు లాల్, కత్తి చంద్రశేఖరప్ప, తంగడపల్లి శంకర్, మాధవులు యాదవ్, గుడిపల్లి బీరప్ప, జగదీష్, నాగమణి, మహబూదా బేగం, యాదగిరి యాదవ్, బాల గంగాధర్ తిలక్ అర్జున్ లక్ష్మణ్, షఫ్ఫిద్దీన్, బొట్టు రాజు, రవితేజ, మంగ మధు, మంగ అశోక్, మనీష్, గంగమొని సత్తయ్య, సాయి కుమార్ మహబూబ్, ప్రదీప్ ముదిరాజ్, వివిధ వార్డుల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

17 రోజుల అన్నదాన సేవకు ఘనంగా ముగింపు

- అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయం

దాతలకు దేవాలయ అభివృద్ధి కమిటీ ఘన సన్మానం



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

పట్టణంలోని బైపాస్ రోడ్డులో శివ హనుమాన్ కాలనీలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప స్వాముల దీక్షా కార్యక్రమాన్ని పురస్కరించుకుని 17 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన సేవ మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ముగిసింది. చివరి రోజు ఆలయంలో అయ్యప్ప స్వాముల నామస్మరణ, భజనలు, ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. దాతలు, అయ్యప్ప స్వాముల సహకారంతో 17 రోజుల పాటు నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆర్థికంగా, సేవాపరంగా సహకరించిన దాతలను దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తిభావం, సేవాగుణాన్ని పెంపొందిస్తాయని పలువురు పేర్కొన్నారు. 17 రోజుల పాటు అన్నదాన సేవను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, దాతలు, అయ్యప్ప స్వాములు, సేవకులను కాలనీవాసులు అభినందించారు.

అర్హులందరికి చేయూత పెన్షన్లు... ఇది ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

మేడ్చల్ డివిజన్ సర్కిల్ మరియు ఎల్లంపేట్ మున్సిపాలిటీ లో 1,140 మందికి నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరు



నాగారం, నవంబర్ 17:-(జర్నలిస్ట్ డైరీ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని అట్టివెల్లిలోని జిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ సర్కిల్ మరియు ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు
పెన్షన్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు ఉత్తర్వులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ జిల్లా చైర్మన్ నరసింహులు యాదవ్, డిసిసి అధికార ప్రతినిధి సత్యనారాయణ, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి కిష్టాపూర్ డివిజన్ల అధ్యక్షులు చాప రాజు, సురేందర్ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ పారిశ్రామిక అభివృద్ధికి మరో మైలురాయి.. జేహెచ్ ఏరోస్పేస్ టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

కొత్తూరులో అత్యాధునిక ఏరోస్పేస్ టూలింగ్ కేంద్రం ఏర్పాటు అభినందనీయం -- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో జేహెచ్ ఏరోస్పేస్ సంస్థ ఏర్పాటు చేసిన టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ.. షాద్‌నగర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఏరోస్పేస్ టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కేంద్రం షాద్‌నగర్ పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

విమానాలు, ఏరో ఇంజిన్ల తయారీ, నిర్వహణకు అవసరమైన అత్యాధునిక టూల్స్, ఫిక్చర్లను ఈ కేంద్రంలో తయారు చేయనున్నారని, ఇప్పటివరకు దిగుమతులపై ఆధారపడిన ఈ రంగంలో దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి ప్రెసిషన్ ఇంజినీరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక పరిశ్రమల అభివృద్ధికి, స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల కల్పనకు ఇటువంటి పరిశ్రమలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని కల్పిస్తూ, పారిశ్రామిక అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. షాద్‌నగర్ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు కావడానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా జేహెచ్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు విశాల్, వెంకటేష్‌తో పాటు సంస్థ బృందానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సంస్థ మరింత అభివృద్ధి సాధించి, షాద్‌నగర్ నియోజకవర్గ పారిశ్రామిక రంగానికి, తెలంగాణ రాష్ట్ర ప్రగతికి విశేషంగా దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తూర్ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,అంబటి ప్రభాకర్,సాయిలు,కొర్ర రవి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సేవారత్న పురస్కారం అందుకున్న బొల్లారం సంతోషి...



నాగారం, నవంబర్ 17:-(జర్నలిస్ట్ డైరీ)

మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా కాప్రా ప్రాంతంలో గుణిశాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బొల్లారం సంతోషికి జాతీయ సేవారత్న పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన ఆల్ ఇండియా ఎన్జీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేబీఆర్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గుణిశాలు ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి బొల్లారం సంతోషికి జాతీయ సేవారత్న పురస్కారాన్ని అందజేశారు. కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలరాజు, గౌతమ్, డాక్టర్ మునీర్ షరీఫ్, వేముల హేమంత్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంతోషి మాట్లాడుతూ తన సేవా కార్యక్రమాలను గుర్తించి జాతీయ స్థాయి పురస్కారంతో సత్కరించిన బాలరాజుతో పాటు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, సేవాభావంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలని కోరారు. మానవత్వం, సేవా దృక్పథంతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ గుణిశాలు ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేస్తానని బొల్లారం సంతోషి తెలిపారు.

పేదలకు అండగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు

లబ్ధిదారులకు 6,05,000 విలువగల చెక్కులను అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామానికి చెందిన పులి అరుణ, ఈగ సుశాంక్, కొత్తోల్ల ప్రణీత్ , మరియు కటిక సత్యనారాయణ,కిషన్ నగర్ గ్రామానికి చెందిన ఉమామహేశ్వరి, ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాములమ్మ,లింగారెడ్డి గూడ గ్రామానికి చెందిన బక్కని యాదయ్య,ఎలికట్ట గ్రామానికి చెందిన నారం పుల్లారెడ్డి,కందివనం గ్రామానికి చెందిన డి. రామచంద్రయ్య,పులి చెర్ల కుంట తండా గ్రామానికి చెందిన మురళి,దేవునిపల్లి గ్రామానికి చెందిన పారా బాల్ రాజ్,రంగసముద్రం గ్రామానికి చెందిన జవ్వాజి స్వాతి తదితరులకు మంజూరైన 605000/ విలువగల సియంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఆయన సిఫారసుతో ప్రభుత్వానికి నివేదించగా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు షాద్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి కార్యాలయంలో లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు,ప్రజలకు ఎమ్మెల్సీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.తమకు ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,మాజీ కౌన్సిలర్ నందకిషోర్,మొగిలి గిద్ద సర్పంచ్ బుగ్గ క్రిష్ణ,కందివనం సర్పంచ్ అమృనాయక్,మాజీ ఎంపిటిసి బిశ్వ రామ క్రిష్ణ,మాజీ సర్పంచ్లు ప్రశాంత్ రెడ్డి,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,ఉపసర్పంచ్లు యాదగిరి,మూడవత్ గణేష్,మాజీ ఉపసర్పంచ్లు మల్లేష్ యాదవ్,నరేష్,బీఆర్ఎస్ నాయకులు శంకరయ్య గౌడ్,శేరి శ్రీనివాస్ రెడ్డి,చించోడ్ బాల్ రాజ్,కంసాన్ పల్లి బాల్ రాజ్, నేనావత్ నరేష్,శివ,అన్వారీ రాజు, దినేష్ సాగర్, మధు, ప్రశాంత్, శేఖర్, కుమార్, సురేష్,గోపాల్మల్లేష్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ చేయూత పెన్షన్లు.. తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

- కీసర సర్కిల్ పరిధిలో 2500 మందికి నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరు..



నాగారం, నవంబర్ 17:-(జర్నలిస్ట్ డైరీ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని దమ్మాయిగూడ సాయి భవాని ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కీసర సర్కిల్ పరిధికి చెందిన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు ఉత్తర్వులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ సీఐనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, దమ్మాయిగూడ, జవహర్ నగర్, చంద్రపురి కాలనీ, కీసర డివిజన్ల అధ్యక్షులు ముప్పు రామ రావు, శాంతి కోటేష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, రామిడి స్వప్న విజయ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కరువు బత్యం15 కిలోల బియ్యం 14 రకాల సరుకులు ప్రభుత్వమే సప్లై చేయాలి....

ఉపాధికూలీలకు కొలతలతో, సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు చెల్లించాలి..

ప్రభుత్వ హామీల వైఫల్యంపై ఈనెల 26 చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి

బికేఎంయు జిల్లా అధ్యక్షులు అంజయ్య , ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య,,



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

రంగారెడ్డి జిలా షాబాద్ మండల కేంద్రంలోనీ ముదిరాజ్ భవన్ లో మంగళ వారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు చేవెళ్ల డివిజన్ స్థాయి సమావేశం నక్కలి జంగయ్య, అధ్యక్షతన నిర్వహించారు,, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటు వంటి బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ ఏలినివో ప్రభావం వల్ల వర్షాలు సరైన సమయంలో పడక వేసిన పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోయి వ్యవసాయ బోరులోని నీళ్లు అడుగంటి పోవడం వలన అక్కడక్కడ ఒరిస్సేనులు కూడా ఎండిపోయిన పరిస్థితి ఉందని భవిష్యత్తులో తాగునీటి కొరత వచ్చే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈ కరువు పరిస్థితుల దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని పంటలు పండక నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,వ్యవసాయ.కార్మికులకు కరువు బత్యం క్రింద ఒక్కరికి 15 కిలోల బియ్యం 14 రకాల నిత్యవసర వస్తువులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీలను అమలు చేయాలని మహిళలకు 2500, ఉపాధి కూలీలకు సంవత్సరానికి12000 ఇస్తామని ఇవ్వటం లేదని ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు

వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు 4000 వికలాంగులకు 6000 ఇవ్వలన్నారు ఈసమస్యలపై ఈనెల 26న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని

ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పనులు కల్పించి రోజు కూలీ700 ఇవ్వాలనారు పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని ఈ కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గ్రామాలంనిటిలో ఉపాధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నూతన డివిజన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా స్వరూప ఉపాధ్యక్షులుగా పి సుధీర్
కే గోపాల్ ప్రధాన కార్యదర్శి నక్కలి జంగయ్య సాహయకార్యదర్శులుగా
నర్సింహులు రాజు కోశాధికారిగా వెంకటేష్ మరోఐదు మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందనీ ఆయన మీడియాకు తెలిపారు...

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

పండుగ వాతావరణంలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

చేయూత అంటే కేవలం పింఛన్ కాదు, పేదోళ్లకు భరోసా

సంక్షేమం నిరంతర ప్రక్రియ

చేయూత పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా

విద్య, వైద్యం, సామాజిక భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట - ఆరెక పూడి గాంధీ





రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజ గూడ చెరువు వద్ద గల ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆడిటోరియంలో జరిగిన చేయూత పింఛన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి, డీసీ ఇస్లావత్ సేవా, యాదవ కో ఆపరేటివ్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని 1080 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరి పత్రాలను అందచేసిన పిదేసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు అనే నినాదం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభాగ్యుల పట్ల పెద్ద మనస్సుతో వారికి అండగా నిలుస్తూ చేయూత రూపంలో చేయూత నందిస్తున్న గొప్ప మహనీయుడు అని కొనియాడారు.అవ్వా, తాతలకు, అసహాయులకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నారు అని,అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్తాం.. అండగా ఉంటాం అని తెలియచేశారు.

ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడం, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం చేయూత పింఛన్లను మంజూరు చేయడం జరిగినది అని మంజూరి పత్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని తెలియచేశారు.

చేయూత పింఛన్లు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు గౌరవప్రదమైన జీవనానికి అండగా నిలుస్తాయని , పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూస్తామని, అన్ని విధాలుగా అండగా నిలుస్తామని తెలియచేశారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి, సంక్షేమం ను ఎక్కడ ఆపకూడదు అనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పెద్ద మనస్సుతో పింఛన్లు అందించడం జరుగుతుంది అని,మహిళ సంక్షేమానికి , బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్నారు అనిసన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మొత్తం 3,149 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరైనవి.

శేరిలింగంపల్లి సర్కిల్ లబ్ధిదారులు -1080, చందానగర్ సర్కిల్ లబ్ధిదారులు -957, ఆల్విన్ కాలనీ సర్కిల్ లబ్ధిదారులు -1112

మొదటి విడతలో మంజూరైన చేయూత పింఛన్లు వివరాలు

1. వితంతువులు,1. ఒంటరి మహిళలు,1. వికలాంగులు,1. ఈత కల్లు గీతకారులు, 1. చేనేతకారులు, 1. పైలేరియా, 7. డయాలాసిస్

ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.'

చేయూత పెన్షన్ల ధృవపత్రాల పంపిణీ... పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి..



నాగారం, నవంబర్ 17:-(జర్నలిస్ట్ డైరీ)

మేడ్చల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ సర్కిల్ మరియు కీసర సర్కిల్ జవహర్ నగర్, దమ్మాయిగూడ, నాగారం, కీసర డివిజన్లకు నూతనంగా మంజూరు అయినా చేయూత పెన్షన్ మంజూరి ఉత్తర్వుల పంపిణి కార్యక్రమంలో ఏమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపి ఈటల రాజేందర్ తో పాటు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గోని లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణి చేసారు.

ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చేతుల మీదగా 783 మంది కి నూతన చేయూత పింఛన్ల పంపిణీ

-783 మందికి నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

-నవంబర్ 19 సాయంత్రంలోపు ఖాతాల్లోకి పింఛన్ సొమ్ము జమ

-అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని భరోసా



జర్నలిస్ట్ డైరీ పరిగి, నవంబర్ 17

రాష్ట్రంలోని పేదలు, మహిళలు, చేనేత, గీత తదితర వృత్తిదారుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పరిగి ఎమ్మెల్యే, డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పరిగి పట్టణంలోని కేఏఆర్ (KAR) ఫంక్షన్ హాల్‌లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో పరిగి పట్టణానికి చెందిన 297 మందికి, పరిగి మండలానికి చెందిన 486 మందికి కలిపి మొత్తం 783 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందన్నారు. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసి ఇబ్బందులు పడిన అక్కాచెల్లెళ్లు, సోదరులకు ఊరట కల్పిస్తూ నూతన పింఛన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19వ తేదీ సాయంత్రంలోపు లబ్ధిదారులందరి బ్యాంకు ఖాతాల్లో నేరుగా పింఛన్ సొమ్ము జమ అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డులు అందించామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే భవనాలు మాత్రమే కాదు.. ప్రజల ఆత్మగౌరవం కూడా!

ఆగిర్యాలలో నిర్మాణ స్థలంపై గ్రామస్తుల అభ్యంతరం..

11 రోజులుగా పట్టువదలని నిరాహార దీక్ష

ప్రజా అవసరాలు, సామాజిక గౌరవం, భవిష్యత్తు ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్







రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జర్నలిస్ట్ డైరీ) :

గ్రామ అభివృద్ధి అంటే కేవలం భవనాలు నిర్మించడం మాత్రమే కాదు.. ప్రజల అవసరాలు, సామాజిక గౌరవం, భవిష్యత్తు తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపట్టడం కూడా అంతే ముఖ్యం. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామంలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం స్థల ఎంపిక వివాదానికి దారితీసింది. మహనీయుల విగ్రహాలు ఉన్న చౌరస్తా సమీపంలో, రహదారిని ఆనుకుని ఉన్న ఇరుకైన స్థలంలో భవన నిర్మాణం చేపట్టడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రం గోడను కూల్చివేయడం, చెరువు కట్టకు అనుకొని ఉన్న తూము కాలువ ప్రాంతంలో నిర్మాణ పనులు చేపట్టడం, రహదారి భద్రతకు సంబంధించిన అంశాలు కూడా వివాదానికి కారణమయ్యాయని నిరసనకారులు పేర్కొంటున్నారు. గ్రామంలో ఇతర స్థలాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఈ స్థలాన్నే ఎందుకు ఎంపిక చేశారని ప్రశ్నిస్తున్నారు. మహనీయుల విగ్రహాల వద్ద జయంతులు, వర్ధంతులు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడానికి భవన నిర్మాణం అడ్డంకిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిరసన సభకు అధ్యక్షత వహించిన చెవుల భిక్షపతి మాట్లాడుతూ.. మహనీయుల విగ్రహాలు కేవలం విగ్రహాలు కావని, అవి సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిన పోరాటాలకు ప్రతీకలని అన్నారు. వాటి వద్ద జరిగే జయంతులు, వర్ధంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలకు ఆటంకం కలిగించేలా నిర్మాణాలు చేపట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. కొందరు అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తుల ఒత్తిళ్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజల సామాజిక కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

11 రోజులుగా నిరాహార దీక్ష.. అయినా స్పందన ఏదీ? గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థలాన్ని మార్చాలని, ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 11 రోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతుండటంపై నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా పనులు కొనసాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీఓ, సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు. ఎస్సీ అంగన్‌వాడీ గోడ కూల్చివేత, చెరువు తూము, రహదారి భద్రత, మహనీయుల విగ్రహాల చుట్టూ ఉన్న స్థల పరిస్థితులపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యామ్నాయ స్థలాల సాధ్యాసాధ్యాలను పరిశీలించి గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఈ దీక్షకు బీసీ, ఎస్సీ, ఎస్టీ మండల నాయకుడు ఉదయ్ కృష్ణ, ఈ. యాదయ్య, ఎల్లంపల్లి వంశీకృష్ణ తదితరులు మద్దతు తెలిపారు. సభ అధ్యక్షుడు చెవుల భిక్షపతి, భీమయ్య, ఎంఆర్పీఎస్ నాయకులు చెన్నయ్య, గొడుగు సత్యం, ఈ. శేఖర్, ఎం. నవీన్, జి. అజయ్, సి. లింగం, జి. చింటూ, బలరాం, కృష్ణ, చింటూ తదితరులు దీక్షకు సంఘీభావం ప్రకటించారు.

అభివృద్ధి అంటే భవనాలు మాత్రమే కాదు.. ప్రజల ఆత్మగౌరవం కూడా!

గ్రామపంచాయతీ భవనం గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడాల్సిన ప్రజా ఆస్తి. అదే సమయంలో మహనీయుల విగ్రహాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన స్థలాల గౌరవాన్ని కాపాడటం కూడా పాలకులు, అధికారుల బాధ్యత. అభివృద్ధి పనుల విషయంలో ఒక వర్గం అభిప్రాయమే కాకుండా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆగిర్యాల గ్రామంలో నెలకొన్న వివాదానికి అధికారులు పారదర్శక విచారణ ద్వారా పరిష్కారం చూపుతారా? ప్రజల ఆందోళనలకు స్పందించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి. న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని నిరసనకారులు స్పష్టం చేస్తున్నారు.

అడవి ఆముదం కాయలు తిని 9 మంది విద్యార్థులకు అస్వస్థత

ఒకరి పరిస్థితి విషమం.. వికారాబాద్ ఆసుపత్రికి తరలింపు

ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి





జర్నలిస్ట్ డైరీ, పరిగి, నవంబర్ 17:

పరిగి మండల పరిధిలోని రూప్‌సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో అడవి ఆముదం కాయలు తిని 9 మంది (రెండో తరగతి) విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపునొప్పి రావడంతో ఉపాధ్యాయులు వెంటనే వారిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయగా, మిగిలిన 8 మంది పరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని చిన్నారులను, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఎంఈఓ అంజలయ్య, ఎంపీఓ కరీం, సీఐ కొండల్ రెడ్డి మరియు వైద్యులు ఉన్నారు. పాఠశాల పరిసరాల్లో విషపూరిత మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు వెల్లడించారు

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ



జర్నలిస్ట్ డైరీ పరిగి, నవంబర్ 17:
పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై టైలరింగ్ మిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి శాసనసభ్యులు, డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు కుట్టు మిషన్లను అందజేశారు. పరిగి పట్టణానికి చెందిన లబ్ధిదారులతో పాటు పరిగి మండల పరిధిలోని 94 మందికి కలిపి మొత్తం 121 మంది మైనారిటీ లబ్ధిదారులకు సబ్సిడీపై టైలరింగ్ మిషన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు మరియు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ లో హైదరాబాద్ క్రీడాకారుల ప్రతిభ



బాస్కెట్‌లో ద్వితీయ స్థానం సాధించిన హైదరాబాద్ క్రీడాకారులు

జర్నలిస్ట్ డైరీ: హైదరాబాద్:
కరీంనగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 70వ రాష్ట్రస్థాయి అండర్ 17 క్రీడాకారుల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటాపోటీగా జరిగింది. బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలో మూడు రోజులపాటు ఉత్సాహంగా జరిగింది. ఈ పోటీలలో హైదరాబాదుకు చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో ద్వితీయ స్థానంలో విజయం సాధించారు. మొదటి స్థానంలో రంగారెడ్డి, మూడవ స్థానంలో కరీంనగర్ విద్యార్థులు నిలిచారు. ద్వితీయ స్థానంలో ఎంజీఎం స్కూలు క్రీడాకారులు కె.ప్రజ్వల్ వజ్ర విరాట్, అన్షుల్, ఆరవ్ కుమార్ యాదవ్. దేవాండ్. విహాన్, నిహాల్, యష్. దక్షు పోటీలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచి ద్వితీయ కోసం కై వసం చేసుకున్నారు. సందర్భంగా నిర్వాహకులు వారికి ట్రోఫీని అందజేసి అభినందనలు తెలియజేశారు.

నగర పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ను కలిసిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్



నగర పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ను సన్మానిస్తున్న చైర్మన్ బసవరాజు శ్రీనివాస్

జర్నలిస్ట్ డైరీ, ఎల్బీనగర్:
హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా నియమితులైన మహేష్ భగవత్ ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలను అందించడంలో వారు విజయాలు సాధించాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నారు.

ముద్ర రుణ మోసాన్ని గుట్టురట్టు చేసిన మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీసులు....

నాగారం, నవంబర్ 17:-(జర్నలిస్ట్ డైరీ)
మల్కాజిగిరి సైబర్ క్రైమ్ పోలీసులు నకిలీ ముద్రా రుణ మోసాన్ని గుట్టురట్టు చేసి నలుగురు నిందితులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే ఎఫ్ఐఆర్ నం.: 715/2026 । మోసపోయిన మొత్తం: రూ.4,67,800/-

అరెస్టు చేసిన నిందితుల వివరాలు:
1.బానోత్ మాన్య నాయక్, వయస్సు 40 సంవత్సరాలు, ఆటో డ్రైవర్, ఎర్రగడ్డ తండా, బాలిజేపల్లి గ్రామం, వనపర్తి జిల్లా, తెలంగాణ. 2. నేనావత్ రాంచందర్, వయస్సు 21 సంవత్సరాలు, ఆటో డ్రైవర్, పెద్దమందం తండా / క్రిస్టగిరి తండా, వనపర్తి జిల్లా, తెలంగాణ. 3. బండారం వెంకటేష్, వయస్సు 26 సంవత్సరాలు, పెయింటర్, గొల్లగిరి కాలనీ, పెద్దమందడి గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా, తెలంగాణ. 4. మాలగాషి మధు, వయస్సు 34 సంవత్సరాలు, ఎలక్ట్రీషియన్, దండుగడ్డ కాలనీ, కొత్తపేట, వనపర్తి జిల్లా, తెలంగాణ.
పరారీలో ఉన్న నిందితులు 1. మనీష్, స్వస్థలం బీహార్. 2. ఆకాష్, స్వస్థలం బీహార్.
స్వాధీనం చేసుకున్న వస్తువులు
నేరానికి ఉపయోగించినట్లు భావిస్తున్న రెండు మొబైల్ ఫోన్లు మరియు రెండు సిమ్ కార్డులు.
కేసు వివరాలు
6వ తేదీ జూలై నెల 2026న, బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే 46 సంవత్సరాల వ్యాపారవేత్తకు ఫేస్‌బుక్‌లో ముద్రా రుణాలు అందిస్తామంటూ ఒక ప్రకటన కనిపించింది. మనోజ్‌గా పరిచయం చేసుకున్న వ్యక్తి బాధితుడిని సంప్రదించి, తాను ముద్రా ఫైనాన్స్‌కు చెందినవాడినని నమ్మించాడు. రూ.11,50,000/- రుణం ఇప్పిస్తానని చెప్పి బాధితుడి ఆధార్, పాన్ మరియు బ్యాంకు వివరాలను సేకరించాడు. ఆ తరువాత మోసగాళ్లు ప్రాసెసింగ్ ఛార్జీలు, టీడీఎస్, ఆర్‌బీఐ కంప్లయెన్స్ ఫీజులు తదితర పేర్లతో డబ్బులు చెల్లించాలని కోరారు. వారి మాటలను నమ్మిన బాధితుడు జూలై నుంచి సెప్టెంబర్ 2026 మధ్య విడతలవారీగా చెల్లింపులు చేసి మొత్తం రూ.4,67,800/-లు మోసపోయాడు.
దర్యాప్తు మరియు అరెస్టు...
దర్యాప్తులో భాగంగా దర్యాప్తు అధికారి బ్యాంకు స్టేట్‌మెంట్లు మరియు కేవైసీ వివరాలను పరిశీలించారు. బాధితుడి డబ్బులో రూ.30,000/- బొంబోజి పూజిత పేరుతో ఉన్న ఎస్‌బీఐ ఖాతాలో జమ అయినట్లు గుర్తించారు. అందులో సుమారు రూ.29,000/- నిందితుడు మాలగాషి మధుకు చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాకు బదిలీ అయినట్లు వెల్లడైంది. కమీషన్ కోసం నిందితులు బ్యాంకు ఖాతాలను సమకూర్చడం, రుణాల కోసం ప్రయత్నించే వ్యక్తులను సంప్రదించడం, మోసపూరితంగా పొందిన డబ్బును బదిలీ చేయడంలో సహకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు బానోత్ మాన్య నాయక్, నేనావత్ రాంచందర్ మరియు బండారం వెంకటేష్ ప్రధాన నిందితులైన మనీష్, ఆకాష్ సూచనల మేరకు ఢిల్లీ మరియు బీహార్‌కు వెళ్లి ఇలాంటి రుణ మోసాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ముద్రా రుణాల కోసం దరఖాస్తు చేసిన తెలుగు మాట్లాడే వ్యక్తులకు వారు ఫోన్ కాల్స్ చేసినట్లు తెలిసింది. నిందితుడు మాలగాషి మధు కమీషన్ కోసం మోసపూరితంగా పొందిన డబ్బును స్వీకరించేందుకు తన బ్యాంకు ఖాతాను అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అరెస్టు చేసిన నలుగురు నిందితులను మంగళవారం న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడం, నగదు లావాదేవీల మార్గాన్ని గుర్తించడం మరియు ఈ నేరంలో పాల్గొన్న ఇతరులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ప్రజలకు పోలీసుల సూచనలుతక్షణ రుణాలు లేదా ఖచ్చితమైన రుణ మంజూరు అంటూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి. బ్యాంకు, ఆర్థిక సంస్థ లేదా ముద్రా ఫైనాన్స్ ప్రతినిధులమని చెప్పుకునే వారి గుర్తింపును తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి.
తెలియని వ్యక్తులకు లేదా వ్యక్తిగత యూపీఐ ఐడీలకు ప్రాసెసింగ్ ఛార్జీలు, టీడీఎస్, ఆర్‌బీఐ కంప్లయెన్స్ ఫీజులు లేదా ఇతర ముందస్తు చార్జీలు చెల్లించవద్దు.
ఆధార్, పాన్, బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పిన్‌లు లేదా ఇతర రహస్య ఆర్థిక సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దు.
సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయండి లేదా ఎఎఎ.ఎఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి.
మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణ మరియు నాయకత్వంలో, సైబర్ క్రైమ్స్ డీసీపీ ఎస్.వి. నాగలక్ష్మి, ఏసీపీ కె. బాలకృష్ణ రెడ్డి మార్గదర్శకత్వంలో, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జె.ఎల్. కృష్ణం రాజు మరియు వారి బృందం నిందితులను అరెస్టు చేసింది. మిగిలిన నిందితులను పట్టుకునేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.



మధు



వెంకటేష్



మాన్య



రాంచందర్,

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో హత్య కేసులో నిందితుడికి జైలు శిక్ష.....

నాగారం, నవంబర్ 17:-(జర్నలిస్ట్ డైరీ)
హత్య కేసులో మార్కెట్ పోలీసులకు విజయం సాధించారు. నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.1,000 జరిమానాను మంగళవారం న్యాయస్థానం తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే మొహమ్మద్ మొహ్సిన్ ఖాన్ ఏ గుడ్డు ఏ మోసిన్, వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: కూలీ పని, నివాసం: ప్యారడైజ్ ఫుట్‌పాత్, స్వస్థలం: రామ్‌నగర్, సారంగాపూర్ (గ్రామం మరియు మండలం), నిజామాబాద్ జిల్లా అనే నిందితుడికి మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లోని మార్కెట్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 23/2024 కేసులో న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. అంతేకాకుండా రూ.1,000 జరిమానా కూడా విధించింది. ఈ కేసు ఐపిసి సెక్షన్లు 302, 307, 394 కింద నమోదు చేయబడింది.
కేసు నేపథ్యం జనవరి 29, 2024 తేదీన ఫిర్యాదుదారునికి తెలిసిన సమాచారం ప్రకారం, అదే రోజు తెల్లవారుజామున సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్ వద్ద ఒక గుర్తుతెలియని బిచ్చగాడిని నిందితుడు హత్య చేసినట్లు తెలిసింది. అదే రోజు రాత్రి సుమారు 1:15 గంటల సమయంలో ఫిర్యాదుదారుడు ప్యాట్నీ సెంటర్ వద్ద ఉండగా, అదే నిందితుడు అతని వద్దకు వచ్చి మడత కత్తితో బెదిరించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఫిర్యాదుదారుడు డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో, నిందితుడు మడత కత్తితో అతని తలపై మరియు ఎడమ చెవిపై దాడి చేసి గాయపరిచాడు. అనంతరం అతని జేబులో ఉన్న రూ.800లను బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు.
దర్యాప్తు మరియు అరెస్టు.. దర్యాప్తులో భాగంగా దర్యాప్తు అధికారి నేరస్థలాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసి, నేరస్థల పరిశీలన పంచనామా నిర్వహించారు. క్లూస్ టీమ్‌ను నేరస్థలానికి పిలిపించి, రక్త నమూనాలతో పాటు ఇతర కీలక భౌతిక ఆధారాలను సేకరించారు. అలాగే, నిందితుడు మృతుడిపై దాడి చేయడాన్ని ప్రత్యక్షంగా చూసిన కంటి సాక్షులను దర్యాప్తు అధికారి విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేశారు. దర్యాప్తు అధికారి అభ్యర్థన మేరకు గౌరవ న్యాయస్థానం ఆరుగురు కంటి సాక్షుల సమక్షంలో నిందితుడికి గుర్తింపు పరేడ్ నిర్వహించింది.
నిందితుడిని 5 ఫిబ్రవరి 2024 తేదీన అరెస్టు చేశారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం సంబంధిత న్యాయస్థానంలో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. న్యాయస్థానం తీర్పు పూర్తిస్థాయి విచారణ అనంతరం, గజవాడ వేణు, ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కేసుల ప్రత్యేక న్యాయమూర్తి మరియు అదనపు సెషన్స్ జడ్జి, సికింద్రాబాద్, పైన పేర్కొన్న నిందితుడిని దోషిగా నిర్ధారించి జీవిత ఖైదుతో పాటు రూ.1,000 జరిమానా విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన మొదటి దర్యాప్తు అధికారి ఎం. రామకృష్ణ, ఇన్‌స్పెక్టర్, రెండవ దర్యాప్తు అధికారి పి. రాఘవేందర్, ఇన్‌స్పెక్టర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉపేందర్ మరియు రఘుల కృషి అభినందనీయం అని పోలీస్ అధికారులు పేర్కొన్నారు.



75 రోజులు గడిచినా అజయ్ ఆచూకీ ఏది? పోలీసుల దర్యాప్తుపై తల్లిదండ్రుల ఆవేదన..

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్..

డీసీపీ కార్యాలయంలో తల్లిదండ్రుల వినతిపత్రం..
సీసీ కెమెరా ఆధారాలపై సమగ్ర విచారణ జరిపి అజయ్‌ను క్షేమంగా అప్పగించాలని విజ్ఞప్తి...



నాగారం, నవంబర్ 17:-(జర్నలిస్ట్ డైరీ)
గత 75 రోజులుగా కనిపించకుండా పోయిన గంధమాల అజయ్ కుమార్ ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడంతో అతని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ కుమారుడిని ఎలాగైనా గుర్తించి క్షేమంగా తమ చెంతకు చేర్చాలని కోరుతూ మంగళవారం మల్కాజిగిరి డీసీపీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అజయ్ ఆచూకీ కనుగొనాలని విజ్ఞప్తి చేశారు. కీసర పోలీస్ స్టేషన్‌లో సెప్టెంబర్ 5వ తేదీన మిస్సింగ్ కేసు నమోదైనప్పటికీ,
75 రోజులు గడుస్తున్నా కుమారుడి ఆచూకీపై ఎలాంటి స్పష్టమైన సమాచారం లభించకపోవడం తల్లిదండ్రులను కలచివేస్తోంది. డీసీపీ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.
తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 3వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం కాజీపేట గ్రామంలోని అనుమానితుల ఇంటి వద్ద అజయ్ ఉన్నట్లు సీసీ కెమెరాల్లో దృశ్యాలు నమోదయ్యాయని తెలిపారు. అనంతరం గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వెళ్లిన దృశ్యాలు కూడా సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయని పేర్కొన్నారు. ఈ ఫుటేజీలను కానిస్టేబుల్ సాయి కృష్ణ పరిశీలించి రికార్డు చేసినప్పటికీ, బైక్ నంబర్, దానిపై ఉన్న వ్యక్తి వివరాలను గుర్తించేందుకు తీసుకున్న చర్యలపై తమకు స్పష్టత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కానిస్టేబుల్ సాయి కృష్ణ అనుమానితుల ఇంటికి వెళ్లి సుమారు 20 నిమిషాల పాటు వారితో ప్రత్యేకంగా మాట్లాడారని, ఆ సమయంలో అజయ్ తల్లిదండ్రులు ఇంటి బయటే వేచి ఉన్నారని తెలిపారు. అయితే ఆ సమయంలో ఏం జరిగింది? అనుమానితులు ఏమని సమాధానం ఇచ్చారు? అనే విషయాలపై ఇప్పటివరకు తమకు ఎలాంటి సమాచారం అందలేదని పేర్కొన్నారు. సీసీ కెమెరాల్లో కీలక ఆధారాలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ దర్యాప్తులో పురోగతి ఏమిటి? గుర్తుతెలియని బైక్ వివరాలను సేకరించారా? అనుమానితుల కోణంలో పూర్తిస్థాయి విచారణ జరిగిందా? అనే ప్రశ్నలకు పోలీసు ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.
"మా కుమారుడు ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడు? క్షేమంగా ఉన్నాడా? ఒక్కసారైనా మా కళ్ల ముందు కనిపిస్తాడా?" అంటూ 75 రోజులుగా బిడ్డ కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు జరిగిన దర్యాప్తును ఉన్నతాధికారులు సమీక్షించాలని, సీసీ కెమెరా ఫుటేజీలు, కాల్ డేటా, మొబైల్ లొకేషన్, బైక్ వివరాల ఆధారంగా అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టాలని, అవసరమైతే ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి అజయ్ ఆచూకీ కనుగొనేందుకు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ మాట్లాడుతూ.. 75 రోజులుగా తమ బిడ్డ కోసం తల్లిదండ్రులు పడుతున్న వేదన వర్ణనాతీతమని అన్నారు. ఒక కుటుంబం తన కుమారుడి కోసం ఇన్ని రోజులుగా ఆశగా ఎదురుచూస్తున్న పరిస్థితిని అధికారులు మానవీయ కోణంలో అర్థం చేసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటూ అజయ్ ఆచూకీ లభించే వరకు తమ వంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని, అన్ని ఆధారాలను పరిశీలిస్తూ సమగ్ర దర్యాప్తు జరిపి అజయ్‌ను క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చాలని తుడుం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

ఏపీకి తుపాను ముప్పు.. ప్రజలను అప్రమత్తం చేయాలన్న సీఎం చంద్రబాబు

-అక్వాన్ తుపానుపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
-ఈ నెల 19, 20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
-మచిలీపట్నానికి 660 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన తుపాను
-ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశం
-మత్స్యకారులు వేటకు వెళ్లొద్దంటూ ముందస్తు సూచనలు



అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ ;
బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను తీరం దిశగా దూసుకువస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను తీవ్రత, కదలికలు, ముందస్తు జాగ్రత్తలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తాజా పరిస్థితులను సమీక్షించిన సీఎం, విపత్తు నిర్వహణ విభాగంతో పాటు తీరప్రాంత జిల్లాల యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేశారు.
వాతావరణ శాఖ వివరాల ప్రకారం...
ప్రస్తుతం అక్వాన్ తుపాను చెన్నైకి 610 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 660 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 670 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ తుపాను ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 19, 20 తేదీల్లో విస్తారంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు సీఎంకు వివరించారు.
పటిష్ఠమైన సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచాలని చంద్రబాబు ఆదేశం
తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని, హెచ్చరికలను పంపేందుకు పటిష్ఠమైన సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచాలని చంద్రబాబు ఆదేశించారు. ఇందులో భాగంగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బందిని క్షేత్రస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది నేరుగా ప్రజల వద్దకు వెళ్లి తుపాను ముప్పుపై అవగాహన కల్పించాలని, అవసరమైన రక్షణ చర్యలపై వారికి సమాచారం అందించాలని ఆదేశించారు.
మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలి
సముద్రం అల్లకల్లోలంగా మారే సూచనలు ఉండటంతో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు

అడవి ఆముదం కాయలు తిని 9 మంది విద్యార్థులకు అస్వస్థత

ఒకరి పరిస్థితి విషమం..

వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలింపుపరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో అబ్జర్వేషన్‌లో మరో 8 మంది చిన్నారులు

ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన ఎంఈఓ, ఎంపీఓ, సీఐ









జర్నలిస్ట్ డైరీ, పరిగి, నవంబర్ 17:
పరిగి మండల పరిధిలోని రూప్‌సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో అడవి ఆముదం కాయలు తిని తొమ్మిది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారంతా రెండవ తరగతి చదువుతున్న 9 నుండి 10 సంవత్సరాల లోపు చిన్నారులే కావడంతో తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు.
పాఠశాల సమయంలో చిన్నారులు ఆవరణలో ఉన్న విషపూరిత అడవి ఆముదం కాయలను తినడంతో కొద్దిసేపటికే వాంతులు, కడుపునొప్పితో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అప్రమత్తమై 9 మంది విద్యార్థులను చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు, వీరిలో ఒక విద్యార్థి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. మిగిలిన 8 మంది విద్యార్థులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలోనే అబ్జర్వేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తుండగా, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.
విషయం తెలుసుకున్న వెంటనే మండల విద్యాధికారి (ఎంఈఓ) అంజలయ్య, పరిగి మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) కరీం, పరిగి సీఐ కొండల్ రెడ్డి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. చికిత్స పొందుతున్న చిన్నారులను, వారి తల్లిదండ్రులను పరామర్శించి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల పరిసరాల్లో విషపూరిత మొక్కలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, తల్లిదండ్రులు అధికారులను కోరారు.

నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ.. ఏపీకి సాయంపై కీలక చర్చ

-ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు భేటీ
-రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుపై చర్చ
-తుపాను నష్టాలకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి
-నష్టానికి సంబంధించిన నివేదికలు ఇప్పటికే పంపామని వెల్లడి



ఢిల్లీ , అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన కేంద్ర మంత్రితో చర్చించారు. ముఖ్యంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు ప్రతిపాదనలు అమలు చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని, తుపానుల వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.అలాగే, ఇటీవల రాష్ట్రంలో అర్నబ్, మురసు తుపానులతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల జరిగిన నష్టం గురించి నిర్మలా సీతారామన్‌కు వివరించారు. తుపానుల నష్ట అంచనాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికలను ఇప్పటికే కేంద్రానికి పంపామని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

మా అన్న, సంక్షేమ సామ్రాట్ జగన్ ను కలిసి ఆశీస్సులు అందుకున్నాను..మాజీ మంత్రి రోజా

-పుట్టినరోజు సందర్భంగా జగన్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రి రోజా

-జగన్ చూపించిన ఆప్యాయతలను పొందడం తన అదృష్టమని పేర్కొన్న రోజా

అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం రోజా తన పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమె జగన్‌ను కలిసి ప్రత్యేకంగా ఆశీస్సులు తీసుకున్నారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలతో పాటు ఫోటోలను రోజా తన అధికారిక



సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.
జగన్ ను 'సంక్షేమ సామ్రాట్'గా.. పేర్కొన్న రోజా.. ఈ సందర్భంగా జగన్‌ను ఆమె 'సంక్షేమ సామ్రాట్'గా పేర్కొన్నారు."ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా మా ప్రియతమ నాయకుడు, మా అన్న, సంక్షేమ సామ్రాట్ వైఎస్ జగన్ గారిని కలిసి ఆయన ఆశీస్సులు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే అన్న చూపించిన ప్రేమ, ఆప్యాయతలను పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అనంతరం పార్టీ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశాల్లో కూడా పాల్గొనడం జరిగింది" అని రోజా తన పోస్ట్ లో పేర్కొన్నారు. రోజా ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. జగన్‌ను కలిసినప్పటి ఫొటోలను కూడా ఆమె పంచుకున్నారు

జైపురికాలనీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ గా గుండ సోమయ్య ఎన్నిక

జర్నలిస్ట్ డైరీ నాగోలు:
నాగోలు డివిజన్ జైపురికాలనీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్‌దేవాలయములోనూతన కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా నూతన చైర్మన్ గుండ సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం కొలన్ వెంకట్రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాజీ చైర్మన్లు, సభ్యులు అనంతుల వీరారెడ్డి, గాదె శ్రీనివాస్, గుణగంటి రాములు, కలిమికొలను విద్యాసాగర్‌రెడ్డి, కొరిమి జంగయ్య గుప్త, రావుల రంజిత్‌గాడ్, గుండా సోమ నరసయ్య, కొత్తపల్లి విజయ నరసింహాచారి, పాముకుంట్ల వెంకటరమణ, బద్ద మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ గా ఎన్నికైన సోమయ్యను ఆలయ నూతన కమిటి సభ్యులు ఘనంగా సన్మాంచారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ సాయిబాబా దేవాలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.



నూతనంగా ఎన్నికైన దేవాలయ చైర్మన్ సోమయ్యను సన్మానం చేస్తున్న దృశ్యం..

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

అమరావతిలో మీడియా సిటీ.. రాజధానికి మరో ఆకర్షణ

-ఏపీలో యానిమేషన్, గేమింగ్ రంగాల కోసం కొత్త -ఏవీజీసీ-ఎక్స్ఆర్ పాలసీ
-రూ.5,000 కోట్ల పెట్టుబడులు, -లక్ష ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యం
-పరిశ్రమలకు మూలధన సబ్సిడీ,
-ఎస్జీఎస్టీ వాపసు వంటి భారీ ప్రోత్సాహకాలు
-2026 నుంచి 2031 వరకు ఐదేళ్ల పాటు పాలసీ



అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
ఆంధ్రప్రదేశ్‌లో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఏవీజీసీ-ఎక్స్ఆర్) రంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి రూ.5,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, లక్ష ఉద్యోగాల సృష్టిని లక్ష్యంగా పెట్టుకుని 'ఏవీజీసీ-ఎక్స్ఆర్ విధానం 2026-31'కి తుది రూపునిచ్చింది. ఇందులో భాగంగా రాజధాని అమరావతిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన 'మీడియా సిటీ'ని, ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది.

నూతన విధానానికి ఆమోద ముద్ర

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ నెల 10న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నూతన విధానానికి ఆమోదముద్ర పడగా, తాజాగా దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. 2026 నుంచి 2031 వరకు ఐదేళ్ల పాటు అమల్లో ఉండే ఈ పాలసీ ద్వారా ఐదు యాంకర్ యూనిట్లతో పాటు మరో 100 కంపెనీల నుంచి పెట్టుబడులు రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. అమరావతి లోని మీడియా సిటీలో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి బాధ్యతను ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్‌డీఏ)కు అప్పగించారు.

రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించే సంస్థలకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాల ప్రకటనఈ విధానం ద్వారా రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించే సంస్థలకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఏవీజీసీ-ఎక్స్ఆర్ మౌలిక వసతుల కల్పనకయ్యే ఖర్చులో 50 శాతం రాయితీ (గరిష్ఠంగా రూ.2 కోట్లు), పార్కుల అభివృద్ధికి ప్రాజెక్టు వ్యయంలో 25 శాతం (గరిష్ఠంగా రూ.50 కోట్లు) సబ్సిడీని ప్రభుత్వం అందించనుంది. వీటితో పాటు ఐదేళ్ల పాటు వంద శాతం రాష్ట్ర జీఎస్టీ వాపసు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి ప్రయోజనాలు కల్పించనుంది. రూ.200 కోట్ల పెట్టుబడితో కనీసం 200 మందికి ఉపాధి కల్పించే సంస్థలను 'మెగా ప్రాజెక్టులు'గా గుర్తించి ప్రత్యేక రాయితీలు అందజేయనున్నారు.

అమరావతిలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఏవీజీసీ-ఎక్స్ఆర్ పార్కును ఏర్పాటు అమరావతిలో సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఏవీజీసీ-ఎక్స్ఆర్ పార్కును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఆమోదం పొందిన రోబోటిక్స్, సెమీ కండక్టర్ విధానాలతో పాటు ఈ ఏవీజీసీ-ఎక్స్ఆర్ పాలసీకి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా.. రాష్ట్రంలో సాంకేతిక రంగం, నవకల్పనల అభివృద్ధికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టమవుతోంది.

అక్వాన్ 'తుఫాన్' ప్రభావం... నెల్లూరులో 200 మీటర్లు ముందుకొచ్చిన సముద్రం

-బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'అక్వాన్' తుపాను
-తీవ్ర తుపానుగా మారే అవకాశం
-ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడి
-విశాఖకు 670 కి.మీ, మచిలీపట్నానికి 660 కి.మీ దూరంలో కేంద్రీకృతం
-గడిచిన 6 గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదలిక
-కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ



నెల్లూరు, అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
దక్షిణ, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను మరింత బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదిలిన ఈ తుపాను, మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రస్తుతానికి ఇది చెన్నైకి 610 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 660 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 670 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ముంచుకొస్తున్న తుపాను ముప్పును దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరించారు.

తుపాను ప్రభావంతో నెల్లూరు జిల్లా తీరంలో సముద్రం తీవ్ర అల్లకల్లోలం

తుపాను ప్రభావంతో నెల్లూరు జిల్లా తీరంలో సముద్రం తీవ్ర అల్లకల్లోలంగా మారింది. గంటగంటకూ అలల ఉద్ధృతి పెరుగుతోంది. పలుచోట్ల సముద్రపు నీరు 50 మీటర్ల నుంచి 200 మీటర్ల వరకు ముందుకు చొచ్చుకువచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు సముద్రంలోకి చేపలవేటను తక్షణమే నిలిపివేశారు. జువ్వలదిన్నె హార్బర్‌లో 80కి పైగా మరబోట్లను సురక్షితంగా లంగరు వేశారు. తీర ప్రాంతంలో కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగం పటిష్ఠ రక్షణ చర్యలు చేపట్టింది. మరోవైపు ఈ తుపాను వర్షాలతో సోమశిల, కండలేరు జలాశయాలు నిండితే తాగు, సాగునీటి కష్టాలు తీరుతాయని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు

ముఖ్యమంత్రిని పెళ్లికి పిలిస్తే ఇలాంటి కథనం వేస్తారా?
జగన్ పత్రికపై మంత్రి లోకేశ్ ఫైర్

-వైఎస్ షర్మిలపై జగన్ మీడియా కథనాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి నారా లోకేశ్
-పెళ్లికి పెద్దలను ఆహ్వానించడం కనీస మర్యాద, మన సంస్కృతి అని వెల్లడి
-రాజకీయ విభేదాలు ఉన్నా ప్రాథమిక విలువలు కోల్పోకూడదని హితవు
-మహిళలపై వ్యక్తిగత దాడులకు ఆంధ్రప్రదేశ్‌లో తావు లేదని స్పష్టీకరణ
-శుభకార్యం సందర్భంగా వైఎస్ షర్మిల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ వైఎస్ షర్మిలను ఉద్దేశించి జగన్ మీడియా ప్రచురించిన కథనంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దలను శుభకార్యానికి పిలవడం మన సంస్కృతి అని, అలాంటి అంశంపై ఒక మహిళను కించపరిచేలా కథనాలు రాయడం ఎంత మాత్రం ఆమోద యోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా జగన్ పత్రిక తీరును తీవ్రంగా తప్పుపడుతూ ఓ ప్రకటన విడుదల చేశారు.కుటుంబంలో జరిగే పెళ్లి వేడుకకు పెద్దలను ఆహ్వానించడం కనీస మర్యాద, మన సంప్రదాయమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబును వైఎస్ షర్మిల స్వయంగా కలిసి ఆహ్వాన పత్రిక ఇవ్వడంపై జగన్ మీడియా ఇచ్చిన కథనం ఒక మహిళ ఆత్మగౌరవాన్ని దిగజార్చేలా ఉందని మండిపడ్డారు. ఇలాంటి బాధ్యతారాహిత్య కథనాలను సమాజం ఎప్పటికీ ఆమోదించదని అన్నారు.ప్రజా జీవితంలో రాజకీయంగా ఎన్ని తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ, సమాజంలో ఉండే ప్రాథమిక మానవ విలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోకూడదని లోకేశ్ హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఒక మహిళపై ఇలా వ్యక్తిగత దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని, ఇలాంటి సంస్కృతికి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి తావు లేదని ఆయన స్పష్టం చేశారు. బాధ్యతా రహితంగా వ్యవహరించిన జగన్ మీడియా వైఖరిని గట్టిగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఇదే సమయంలో, ఈ శుభకార్యం సందర్భంగా వైఎస్ షర్మిలకు, ఆమె కుటుంబ సభ్యులకు మంత్రి నారా లోకేశ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, సాక్షి కథనంపై తీవ్ర మనస్తాపానికి గురైన వైఎస్ షర్మిల సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆవేదనా భరిత ట్వీట్‌ను కూడా లోకేశ్ తన పోస్టులో పంచుకున్నారు.

పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ నేత కారుకు నిప్పు

-కడప జిల్లా వేంపల్లెలో ఘటన
-టీడీపీ నేత చెన్నరాయుడు కారును తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు
-కారును అడ్డగించి నేత ముందే నిప్పంటించిన దుండగులు
-ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
-పంచాయతీ ఎన్నికల వేళ తమను భయపెట్టేందుకే దాడి చేశారన్న టీడీపీ
-ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు



పులివెందుల, కడప, జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పరిధిలోని వేంపల్లె మండలంలో సోమవారం అర్ధరాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇడుపులపాయకు చెందిన టీడీపీ నాయకుడు పి.పి. చెన్నరాయుడు ప్రయాణిస్తున్న ఎస్‌యూవీ వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అడ్డగించి దహనం చేశారు. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

సోమవారం రాత్రి చెన్నరాయుడు తన వాహనంలో వేంపల్లె మండలంలోని గండి రోడ్డు మీదుగా వెళుతుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఆయన కారును అడ్డుకున్నారు. అనంతరం చెన్నరాయుడు చూస్తుండగానే కారుకు నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందిన వెంటనే డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) మురళీ నాయక్ నేతృత్వంలోని పోలీస్ బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. అగ్నిమాపక సిబ్బందిని రప్పించి మంటలను అదుపు చేశారు. ఈ దాడి జరిగిన ప్రదేశంలో ఖాళీ బీరు సీసాలు, చెప్పులను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

భయభ్రాంతులకు గురి చేసేందుకే ప్రత్యర్థుల దాడి

రాబోయే పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను, నాయకులను భయభ్రాంతులకు గురిచేసేందుకే ప్రత్యర్థులు కుట్రపూరితంగా ఈ దాడికి పాల్పడ్డారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. రెండు రోజుల క్రితమే టీడీపీ పులివెందుల ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఈ ప్రాంతంలో పర్యటించి, సర్పంచ్ అభ్యర్థిగా ఎస్. గౌస్ పేరును ప్రకటించారు. గత 50 ఏళ్లలో ఈ స్థానానికి ఒక మైనారిటీ నేతను బరిలోకి దించడం ఇదే తొలిసారని, ఇక్కడ కచ్చితంగా విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ రాజకీయ పరిణామం చోటు చేసుకున్న కొద్ది రోజులకే చెన్నరాయుడు వాహనాన్ని తగలబెట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వేంపల్లె మండలంలో గతంలోనూ రాజకీయ ఘర్షణలు చోటు చేసుకున్న చరిత్ర ఉంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, బాధ్యులను గుర్తించేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు

అర్హులందరికి చేయూత,అభివృద్ధి
సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి



నాగారం, నవంబర్ 17:-(జర్నలిస్ట్ డైరీ)
అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు మంజూరు చేస్తూ ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉప్పల్‌లోని ఎస్‌వీఎం హోటల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి 4,278 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో కొత్తగా పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని విమర్శించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, సుమారు రూ.150 కోట్లతో నల్లచెరువు, కాప్రా చెరువు, రామంతాపూర్ పెద్దచెరువు, హెచ్‌ఎంటీ చెరువుల అభివృద్ధి పనులతో పాటు శ్మశానవాటికల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. కాప్రా--ఉప్పల్ బాగాయత్ ప్రాంతంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఉప్పల్ బాగాయత్‌లో 10 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) భవన నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465